కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కాప్రా:బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్‌ను గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాప్రా సర్కిల్ బీఆర్ఎస్ ఎస్టీసెల్ మాజీ అధ్యక్షుడు శేఖర్‌నాయక్

రేపు పోచారంలో ముగ్గుల పోటీలు

పోచారం,జనవరి9: పోచారం మున్సిపాలిటీలో ఈనెల 11న అన్నోజిగూడలోని యాదాద్రి పార్కు వద్ద ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కొండల్‌రెడ్డి తెలిపారు.రంగులు ఎవరివి వారే తెచ్చుకోవాలన్నారు. ప్రతిభను కనబరిచిన మహిళలకు రూ.2వేలు,రూ.1500,రూ.1000,రూ.500 నగదు బహుమతులు అందజేస్తామన్నారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు.అదేవిధంగా సంస్కృతి టౌన్ షిప్‌లో ఈనెల 11న శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ముగుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ గుప్త,ట్రెజరర్ సాయికుమార్,వైస్ ప్రెసిడెంట్ హరి శ్రీనివాస్ తెలిపారు.పాల్గొనే మహిళలు ఆలయ కమిటీని సంప్రదించాలన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న చర్లపల్లి ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాల్ తదితరులు

చర్లపల్లి, జనవరి 9: నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల సంక్షేమానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండా రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి పారిశ్రామికవేత్తల భవనంలో(సీఐఏ)చర్లపల్లి ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బీఏ.పాల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మె ల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, ముఖ్యంగా క్రిస్మస్ వేడుకల సందర్భంగా చర్చిల వద్ద సౌకర్యాలు కల్పించమన్నారు. అనంతరం చర్లపల్లి ఫాస్టర్స్ ఫె లోషిప్ నాయకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, పలు పార్టీలకు చెందిన నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్‌గౌడ్, నియోజకవర్గ క్రిస్టియన్ సంఘాల కోఆర్డినేటర్ సద్గుణరావు, జాన్, మణిక్యాల్‌రావు, సామ్యేల్, విద్యసాగర్, స్టీఫెన్, జైపాల్, నాగేశ్వర్‌రావు, శేఖర్, కిశోర్, సాధుసుందర్‌సింగ్, డానియల్, సామెల్, సాల్మాన్‌రాజు, రాజు, అనిల్ లోక్‌నాథ్, డాక్టర్ మాదాస్, ఫీలింలతో పాటు స్థానికులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, జనవరి 9: విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏఈ వి.గణేష్ తెలిపారు. హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని నాగేంద్రనగర్, జహీర్‌నగర్, సాయిఎంక్లేవ్, సైంటిస్టుకాలనీ, హబ్సిగూడ ప్రధాన రహదారి, ఎన్‌జీఆర్ఐ ఆఫీస్, ఐఐసీటీ క్వాటర్స్, తదితర ప్రాంతాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్: అహ్మద్‌గూడ–రాజీవ్‌గృహకల్ప సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా అహ్మద్‌గూడ, రాజీవ్‌గృహకల్ప కాలనీ, హరిదాస్‌పల్లి, అహ్మద్‌గూడ ఓల్డ్ విలేజ్, చుట్టు పక్కల కాలనీల్లో శుక్రవారం కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు నాగారం సెక్షన్ విద్యుత్ ఏఈ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న కార్పొరేటర్లు శాంతిసాయిజెన్ శేఖర్, బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, జనవరి 9 : ఉప్పల్ మండల పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో చేపట్టిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కార్పొరేటర్లు శాంతిసాయిజెన్ శేఖర్, బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ తహసీల్దార్ వాణి రెడ్డి హాజరై చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

చర్లపల్లి, జనవరి 9: చర్లపల్లి డివిజన్ ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులుగా బూడిద శ్రావణ్‌కుమార్‌గౌడ్, జగ్గారాజులు ఎన్నికైనట్లు అన్నికల అధికారి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా సీహెచ్. పద్మిని, కోశాధికారిగా ఇందిర, కార్యవర్గ సభ్యులుగా భిక్షపతి, ఏవీఎస్.వర్మ, బాలయ్యలు ఎన్నికైయ్యారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

'పోలీస్ సేవలు ప్రజల అభిప్రాయం' పోస్టర్ ఆవిష్కరణ

ఉప్పల్, జనవరి 9 : తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈమేరకు మల్కాజిగిరి ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి, ఉప్పల్ డీఐ రాంలింగారెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించి, వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నేరుగా తమ ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్, ట్రాఫిక్ ఈ చలాన్లు, పాస్‌పోర్టు వెరిఫికేషన్, ఇతర అంశాలను తెలుసుకోవచ్చని తెలిపారు. స్కానర్ ద్వారా పలు అంశాలపై వివరాలు తెలుసుకోవచ్చని ఏసీపీ తెలియజేశారు. ఈ పోస్టర్లు అన్ని పోలీస్‌స్టేషన్లలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. స్కానర్ ద్వారా ప్రజలు తమ ఫీడ్ బ్యాక్‌ను కూడా తెలుపవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, సీఐ ఎలక్షన్‌రెడ్డి, రాంలింగారెడ్డి

రోడ్డుపై రోడ్డు వేయొద్దు

నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కాలనీ వాసులు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 9: రోడ్డుపై రోడ్డు వేసి నిధులు దుర్వినియోగం చేయొద్దని సాయి సంజీవ నగర్ కాలనీ వాసులు కలెక్టరేట్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. నాగారం మున్సిపాలిటీ 19వ వార్డు మణి ఎన్‌క్లేవ్‌లో గతంలో సీసీ రోడ్డు వేశారని, మంచిగా ఉన్న రోడ్డుపై రూ.10 లక్షలతో మళ్లీ రోడ్డు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. మంచిగా ఉన్న రోడ్డుపై రోడ్డు వేయటం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డు లేని కాలనీలు అనేకం ఉన్నాయని, అక్కడ రోడ్డు వేయకుండా మంచిగా ఉన్న రోడ్డుపై రోడ్డు వేసేందుకు నిధులు మంజూరు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్‌కు రోడ్డు వేయకుడదని వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు తివారి, ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, శంకర్‌యాదవ్, సభ్యులు మల్లిఖార్జున్, శంకర్‌నాయక్,సంతోష్, యాదగిరి, బాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ తదితరులు

నేరేడ్‌మెట్, జనవరి 9: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలు, కాలనీలను ఓ ప్రణాళికాబద్ధంగా డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఐఎన్ నగర్ కాలనీలో రూ.22 లక్షలతో జరుగుతున్న ఆర్‌సీసీ పైపులైన్ పనులను కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏఈ దివ్యజ్యోతి, బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్, నాయకులు బైరు అనిల్ కుమార్, నర్సింగ రావు, నగేష్‌గౌడ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జడ్పీహెచ్ఎస్ వార్షికోత్సవం

తూంకుంట జడ్పీహెచ్ఎస్ వార్షికోత్సవంలో విద్యార్థుల ఆటపాట

శామీర్‌పేట, జనవరి 9: విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాలకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎంఈవో వసంతకుమారి సూచించారు. తూంకుంట మున్సిపాలిటీలోని తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2వ వార్షికోత్సవం గురువారం అట్టహాసంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలల్లోనూ వార్షికోత్సవాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మంచి జ్ఞాపకంగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు, ఆట–పాటలు ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజ్ కుమార్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ జైపాల్ రెడ్డి, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రణయ్, వీరబ్రహ్మచారి, ఉపాధ్యాయులు తిరుమలేశ్, సత్తిరెడ్డి, వివిధ మండలాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగ్గురి మృతికి కారణమైన డ్రైవర్ అరెస్ట్

మేడ్చల్, జనవరి 9: ముగ్గురి మృతికి కారణమైన కంటైనర్ డ్రైవర్‌ను మేడ్చల్ పోలీసులుఅరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈనెల 6న మేడ్చల్ పారిశ్రామిక చెక్ పోస్ట్ మీదుగా బుల్లాబ్బాయి తన బైక్‌పై భార్య ఇద్దరు పిల్లలతో కలిసి ఉప్పల్ నుంచి మేడ్చల్ వైపు వస్తుండగా వెనుక నుంచి వచ్చిన కంటైనర్ ఢీ కొట్టింది. ఈ ఘటనలో బుల్లాబ్బాయితో పాటు భార్య, కూతురు అక్కడికక్కడే మృతి చెందారు.కొడుకు తీవ్రం గా గాయపడ్డాడు. అజాగ్రత్తగా వాహ నం నడిపి ముగ్గురి మృతికి కారణమైన హర్యానా రాష్ట్రం మేవత్‌కు చెందిన కంటైనర్ డ్రైవర్ షాబును మేడ్చల్ పోలీసులు అరెస్ట్ చేసి గురువారం జ్యూడిషియల్ కస్టడీకి తరలించారు. ఈ విషయాన్ని మేడ్చల్ సీఐ సత్యనారాయణ వెల్లడించారు.

పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుడు షాబు

ఇలపై హరివిల్లు

మల్కాజిగిరి, జనవరి 9: సంక్రాంతి పండుగ నేపథ్యంలో గురువారం అల్వాల్‌లోని సిటిజన్ కాలనీలో కాకతీయ కో–ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నర్సింహారెడ్డి, సీఈఓ సంజీవరెడ్డి, ఏజీఎం రాజగోపాల్‌రెడ్డి, హమబిందు, ఉషా, సబితా, సౌజన్య, కాలనీ ప్రెసిడెంట్ రాము, సెల్వరాజ్, లక్ష్మయ్య, రవీందర్ రావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే...ప్రమాదాలు దూరం

వాహనాలకు రిఫెలెక్ట్ టేపును అతికిస్తున్న రవాణా శాఖ అధికారులు

మేడ్చల్, జనవరి 9 : నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని డీటీవో రఘునందన్ గౌడ్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మేడ్చల్‌లో భారీ, చిన్న తరహా వాహన చోదకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు పాటించని కారణంగానే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహన చోదకులు మద్యపానం సేవించకుండా వాహనాలు నడపాలని, అంబులెన్స్ లాంటి అత్యవసర పరిస్థితిలో ఉన్న వాహనాలకు దారి వదలాలన్నారు. వేగ పరిమితిని పాటించాలని సూచించారు. రిఫెలెక్ట్ టేపు ప్రాధాన్యతను వివరిస్తూ వాహనాలకు అతికించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ అధికారులు సాదుల శ్రీనివాస్, శిల్ప, త్రివేణిబాయి పాల్గొన్నారు.

డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ ఆర్టీసీ డిపోలో గురువారం డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రమాదాల జరగకుండా ఆచరించాల్సిన నియామలను వివరించారు. అనంతరం 32 ఏండ్లుగా ప్రమాదం చేయని డిపోలో పని చేస్తున్న వెంకటేశ్వర్లు, కృష్ణ, మహేందర్‌ను శాలువాల, ప్రశంసాపత్రాలతో సన్మానించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, సూపరింటెండెంట్ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరికి పోతున్నారా జరభద్రం

ఘట్‌కేసర్, జనవరి 9: సంక్రాంతికి ఊరు వెళ్తే జాగ్రత్తలు తీసుకోవాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం సూచించారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ప్రజలు ఊరు బాట పడుతుండటంతో అదే సమయంలోనే తాళాలు వేసిన ఇండ్లను దొంగలు టార్గెట్ చేసి మొత్తం దొంగిలించేందుకు అవకాశం ఉందని చెప్పారు.ఈనేపథ్యంలోనే సీసీ కెమెరాలను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని, నగలు, నగదు ఇంట్లో పెట్టవద్దన్నారు. కొత్త వ్యక్తుల కదలికలపై కన్నేసి ఉంచాలని, అనుమానం వస్తే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు పోలీసులతో సహకరిస్తే చోరీలను నియంత్రించడం సులభం అవుతుందన్నారు.

శ్మశానవాటిక కబ్జా కాకుండా కాపాడాలి

అల్వాల్‌లోని శ్మశానవాటిక

మల్కాజిగిరి, జనవరి 9: ఓల్డ్ అల్వాల్ రైల్‌కట్ట పక్కనున్న దళితుల శ్మాశనవాటిక స్థలం కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.చేస్తున్నారు.ఇక్కడ ఉన్న స్థలంలో నుంచి 250గజాల స్థలం ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ కు కేటాయించారు. మిగిలిన కొద్దిపాటి స్థలాన్ని పక్క కాలనీ ల్లో ఉంటున్న కొందరు కొంత స్థలాన్ని ఆక్రమించారని స్థాని కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన 3ఎకరాల స్థలం లో చెత్త వేయడం వల్లకంపు కొడుతుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్దార్, ఆర్డీవో శ్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేయించి కబ్జా చేసిన వారి నుంచి భూమిని కాపాడాలని గద్దర్ అభిమాన సంఘం నాయకులు సీఎల్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కుల వృత్తుల్లో సాంకేతికను ఉపయోగించాలి

పోచారం,జనవరి9: కులవృత్తుల్లో సాంకేతికను ఉపయోగించి అభివృద్ధిని సాధించాలని పోచారం చైర్మన్ బి.కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో ఎలక్ట్రిక్ సారె మిషన్‌పై కుండలు చేస్తున్న కుమ్మరి సంఘం ప్రతినిధిని గురువారం చైర్మన్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ కుల వృత్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించారని తెలిపారు.అదే స్ఫూర్తితో కుల వృత్తుల దారులు తమ తమ కుల వృత్తులను ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతికను ఉపయోగించి వృత్తులకు మరింత ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో కుండలు చేస్తున్న కుమ్మరి సంఘం ప్రతినిధిని సన్మానిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

బోడుప్పల్ అభివృద్ధే లక్ష్యం

- కార్పొరేషన్ అభివృద్ధికి సహకారం అందిస్తాం
- సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎంపీ
- కార్పొరేషన్ అభివృద్ధికి రూ. 43.37 కోట్లు కేటాయింపు

పీర్జాదిగూడ, జనవరి 9: బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తానని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అజయ్‌యాదవ్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశానికి జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం పలు డివిజన్లలో నూతనం బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు పలు అభివృద్ధి పనులకు అధికారులు, కార్పొరేటర్ల సమక్షంలో రూ. 43.37 కోట్ల నిధులను కేటాయిస్తూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధే లక్ష్యంగా పాలక మండలి ముందుకుసాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, మేయర్ అజయ్ యాదవ్, అధికారులు

రైతుల పండుగ సంక్రాంతి

సంక్రాంతి సంబురాల్లో పాల్గొన్న చైర్మన్ నర్సింహా రెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి

సంప్రదాయ దుస్తుల్లో సెయింట్ పీటర్స్ విద్యార్థులు

మేడ్చల్,జనవరి9:సంక్రాంతి రైతుల పండుగ అని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మ గూడలోని నర్సింహారెడ్డి కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహా రెడ్డి అన్నారు. కళాశాలలో గురువారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబురాల్లో భాగంగా కళాశాలను పాడి పంటలు, బోగి మంటలు, గాలిపటాలు, గంగిరెద్దుల విన్యాసాలు, రంగు రంగుల రంగవళ్లులతో పల్లె వాతావరణం సృష్టించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ లోకనాథం, ఎస్ ఏసీ కన్వీనర్ పురుషోత్తమ్ ప్రసాద్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మ గూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబురాలను ఉమాంగ్ పేరుతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీవిద్యార్థులు సంప్రదాయ వస్త్రాలతో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్‌డాక్టర్ శ్రీలత, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, పీఆర్వో రవి సుధాకర్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

మేడ్చల్, జనవరి 9 : వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. మేడ్చల్ ఆర్టీసీ డిపోలో గురువారం డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ డీఎంసుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, సూపరింటెండెంట్ లక్ష్మణ్, ఉన్నారు.